



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 6 అక్టోబర్ 2025 పేజీలు : 10

## కొండాపూర్‌లో జోరుగా బెల్ట్ షాపులు

గాంధీ జయంతి రోజు విచ్చలవిడిగా చెలరేగిన మద్యం.

ఐదు సంవత్సరాల నుండి ఎక్సైజ్ అధికారుల మౌనం.

పల్లెలో ఏరులై పారుతున్న మద్యం.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో రామరాజ్యాలు రావాలి

-కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ పార్టీలుగా పేరొందాయి

-అలవికాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది


-బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

-వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకే మోడీ క్యాబినెట్ లో 27మంది బీసి మంత్రులు

-బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత నరేంద్ర మోడీది

-రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అవకాశం ఇవ్వాలి

-స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు




జడ్పిటీసి అభ్యర్థులకు టిక్కెట్ కష్టాలు.

పార్టీ ఒకటే బరిలో ఇద్దరు.

ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు.

సొంత పార్టీలో టికెట్ దక్కుతుందో లేదో అనే అనుమానాలు.

పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ దక్కుతుందా లేదా?.




## జెడ్పిటిసిల జంపింగ్ జోరుగా ప్రచారం

కొండాపూర్ జెడ్పిటిసిల జంపింగ్ జోరుగా ప్రచారం రోజు రోజుకు కరిగిపోతుంది పార్టీ కోసం కష్టపడ్డ వారికి, సీనియర్ నేతలకు పార్టీలో ఎంత సీనియర్ అయినా కూడా ఎన్నికల్లో గెలవడానికి డబ్బులు ఖర్చు చేయడం అవసరం ఉంటుంది. జడ్పిటిసి ఎస్సి రిజర్వేషన్ రావడంతో బడా లీడర్లు డబ్బులు ఉన్నాయో లేవో గెలుస్తాడో గెలవడో అనే కోణంలో ఆలోచిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీలో టికెట్ ఇవ్వకుంటే పక్క పార్టీలోకి వెళ్లడానికి సిద్ధమవుతున్న జడ్పిటిసి అభ్యర్థులు. నామినేషన్ కు మరో రెండు రోజులు ఉన్న నేటికి జెడ్పిటిసి అభ్యర్థిని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేయకపోవడంతో పార్టీలు మారే అవకాశం ఉందని స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుంది. ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు గత ఐదు సంవత్సరాలు క్రితం సర్పంచ్ ఎన్నికల తర్వాత ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించారు దీనితో గ్రామాలలో సర్పంచ్ కాకపోతే ఎంపీటీసీ పదవి పొందొచ్చు అనే ఉద్దేశంతో ఒక్కో గ్రామం నుంచి ముగ్గురు నుండి నలుగురు పోటీపడేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీటీసీ పదవికి పోటీ చేయడానికి అన్ని పార్టీల అభ్యర్థులు వెనకంజ వేస్తున్నారు. అందరి లక్ష్యం సర్పంచ్ పదవి పైనే మండలంలోని కొన్ని గ్రామాలలో ఒకే రిజర్వేషన్లు సర్పంచ్ ఎంపీటీసీ రావడంతో వచ్చిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ సర్పంచ్ పదవిని టార్గెట్ చేసి సిద్ధంగా ఉన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో రామరాజ్యాలు రావాలి

–కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ పార్టీలుగా పేరొందాయి
–అలవికాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది
–బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
–వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకే
మోడీ క్యాబినెట్ లో 27మంది బీసి మంత్రులు
–బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత నరేంద్ర మోడీది
–రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర
క్యాబినెట్లో బిసీలకు అవకాశం ఇవ్వాలి
–స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు
కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు లేదు
–బిజెపి ద్వారా మాత్రమే గ్రామాల అభివృద్ధి సాధ్యం
–జోగిపేట అలయ్ బలయ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు




**అందోలు, అక్టోబర్05, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడి పార్టీలుగా పేరొందాయని రాబోయే స్థానిక ఎన్నికల్లో రామరాజ్యాలు రావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. ఆదివారం అందోలులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను దోచుకుందని, ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం అలవికాని హామీలతో గద్దెనెక్కి దోచుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ దోపిడీ పార్టీలుగా పేరొందాయని అన్నారు. ఎన్నికల్లో అబద్దపు హామీలను ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. దోచుకోవడానికే అధికారంలోకి రావాలన్నది కాంగ్రేస్, బీఆర్ఎస్ పార్టీల లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో అధర్మ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి. కోర్టు కేసుల పేరుతో స్థానిక ఎన్నికలు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందన్నారు. బిజెపి వెనకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. బీసీల అభ్యున్నతి కోసమే మోడీ క్యాబినెట్లో 27 మంది బీసీమంత్రులు ఉన్నారని, రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారో రేవంత్ సర్కారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానిదని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కేంద్ర ఫైనాన్స్ నిధులను దారి మళ్ళించడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అవినీతి తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఎరుగని బీఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలకు ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలకు దసరా దీపావళి కానుకగా మోడీ అందించిన జిఎస్టి తగ్గింపుకు బదులుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీటీ సీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో మెజార్టీ సీట్లను గెలుచుకొని దేశ ప్రధాని నరేంద్రమోడీకి గిఫ్ట్‌గా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు శమీ చెట్టు వద్ద పూజలు నిర్వహించి అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వట్టిపల్లి మండలం పోతుల బోగుడ గ్రామానికి చెందిన న్యాయవాది చంటి దేవిక ప్రభు తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని, జిల్లా నాయకులు సంగప్ప, రాధాకృష్ణ దేష్ పాండే, ప్రభాకర్ గౌడ్, వెంకట నరసింహారెడ్డి, అనంతరావు కులకర్ణి, జోగినాథ్, జగదీశ్వర్, గోపాల్ రావు, గాజుల అనిల్, వెంకటేశం, శివశంకర్, ప్రభాత్, రాములు, భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకు జలకళ.. అన్నదాతకు భరోసా

**ఇల్లంతకుంట(మానకొండూర్):** మెట్టప్రాంతం ఇల్లంతకుంట మండలంలో మిడ్‌మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టుల నిర్మాణంతో అనంతారం ప్రాజెక్టు పరిధిలోని భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. మిడ్‌మానేరు, అన్నపూర్ణ, ప్రాజెక్టులు లేని సమయంలో ఇల్లంతకుంట మండలంలో వివిధ గ్రామాల్లో సాగు, తాగునీటి కొరత ఉండేది. భూగర్భ జలాలు అట్టడుగుస్థాయిలో ఉండేవి. ఖరీఫ్, రబీలో వేసిన పంటలు చేతికొస్తాయో.. లేదోనని రైతుల్లో బెంగ ఉండేది. ఈ రెండు ప్రాజెక్టులు లేకముందు మండలంలో బీడు భూములుగా ఉండేవి. ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చిన తర్వాత నీటిలభ్యత స్థాయి పెరిగింది. అన్నపూర్ణ జలాశయం నీటి సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.37 టీఎంసీల నీటి లభ్యత ఉంది. అనంతారం ప్రాజెక్టు నెల రోజులుగా మత్తడి పారుతుంది. ఈ ప్రాజెక్టు కింద 800 ఎకరాల ఆయకట్టు ఉంది. అన్నపూర్ణ జలాశయం కింద ఇల్లంతకుంట మండలంలో 15వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మిడ్‌మానేరు, అన్నపూర్ణ జలాశయం అనంతారం ప్రాజెక్టులు నిండుకుండలా ఉండడంతో దిగువన ఉన్న వ్యవసాయ బోరు బావులలో నీటి నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. రబీ సీజన్‌లో ఫిబ్రవరిలో అన్నపూర్ణ జలాశయం ఓవర్‌ఫ్లో గేట్స్ ఎత్తి అనంతారం ప్రాజెక్టు మత్తడి పడేలా చేసినట్లుంటే మండలంలోని బిక్కవాగు పరివాహక ప్రాంత భూముల్లో రెండు పంటలకు ఢోకా లేదని రైతులు అంటున్నారు. బిక్కవాగుపై నిర్మించిన అనంతారం ప్రాజెక్టు మత్తడి పడితే బిక్కవాగు పరివాహక ప్రాంతం



అనంతారం, ఇల్లంతకుంట, రహీంఖాన్‌పేట, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి, జవారిపేట మీదుగా ప్రవహిస్తూ మానేరు వాగులో కలుస్తుంది. అన్నపూర్ణ, అనంతారం ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉండడంతో ఖరీఫ్, రబీ రెండు పంటలకు ఢోకా లేదని మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిడ్‌మానేరు కుడికాలువ ద్వారా నీటిని వదిలితే వల్లంపట్ల, కందికట్కూరు, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి రైతులకు లబ్ధి చేకూరుతుంది. అన్నపూర్ణ, అనంతారం, మిడ్‌మానేరు ప్రాజెక్టులతో ఇల్లంతకుంట మండలం సస్యశ్యామలంగా మారింది.

## టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం

నేతల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు
అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు
జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం
టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం
నేతల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు
అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు
జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం

**పెద్దపల్లి:** 'ఎప్పట్నుంచో పార్టీని పట్టుకొని తిరుగుతున్న.. రాకరాక రిజర్వేషన్ సౌకర్యం కలిసొచ్చింది.. మన పార్టే అధికారంలో ఉంది.. టికెట్ ఖరారు చేస్తే నేను ప్రజాప్రతినిధిగా ఎన్నికవుత.. ప్లీజ్.. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్నా' అంటూ ఆశావాహులు కొందరు స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అన్నా.. ఒకేఒక్క చాన్స్ ఇవ్వండని, కచ్చితంగా గెలిచి చూపెడతామని నిత్యం నేతల ఇళ్లచుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. కలిసొచ్చిన రిజర్వేషన్లతో ఆశావహులు పోటీకి సిద్ధమవుతున్నారు. తొలుత ప్రాదేశిక ఎన్నికలు జరగనుండగా.. వీటిని పార్టీ సింబల్‌తో నిర్వహించనున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్లు దక్కించుకునేందుకు ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసేందుకు ఆశావహులు స్థానిక ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశించేవా రు మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా రు. బీజేపీ టికెట్లు ఖరారు చేసుకునేందుకు మాజీ ఎమ్మెల్యేలతోపాటు పార్టీ సీనియర్లతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు.

### ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం

ప్రధాన పార్టీలు స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నాయి. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను అత్యధికంగా గెలుచుకోవాలని కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఇందుకోసం ఆచీతూచీ వ్యవహరిస్తున్నాయి. ప్రతీ స్థానం నుంచి రెండు, మూడు పేర్లతో కూడిన జాబితా తీసుకుని ప్రజాదరణ ఉన్నవారిని ఎంపిక చేసేలా కసరత్తు చేస్తున్నాయి. బలాలు, బలహీనతలు, సామాజికవర్గాల మద్దతు, ఖర్చు భరించేస్థాయి, పరపతి గలవారు?.. ఇలా అన్ని కోణాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు అన్నీ ఆరా తీస్తున్నాయి. వీటన్నింటినీ క్రోడీకరించి వడపోత తర్వాతే అభ్యర్థిని ఎంపిక చేయాలని అన్ని పార్టీల నేతలు లక్ష్యంగా నిర్దేశించారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టు తీర్పు అనంతరం అభ్యర్థుల ప్రకటన చేయాలని, అప్పటివరకు ఎవరికీ భరోసా ఇవ్వొద్దనే భావనలో ఉన్నారు.

### కమిటీలతో ఎంపిక

రాష్ట్రంలో అధికారం, జిల్లాలోని అన్ని అసెంబ్లీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ అన్నిస్థానాల్లో హస్తం పాగా వేసేలా కాంగ్రెస్ నేతలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, జిల్లాలో క్లీన్‌స్వీప్ చేయాలని కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రంలోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ముగ్గురు చొప్పున ఆశావహులను ప్రతిపాదించి జిల్లా ఇన్‌చార్జి మంత్రికి నివేదించేలా జిల్లా కాంగ్రెస్ కమిటీలు కసరత్తు చేస్తున్నాయి. పీసీసీ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పార్టీ ఎమ్మెల్యేల సూచనలను పరిగణనలోకి తీసుకొని గెలిచే అవకాశం ఉన్నవారినే ప్రతిపాదించేలా ముందుకు సాగుతున్నారు.

### కమలంలో గెలిచే వారికే టికెట్లు..

ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దీనిని ఆసరాగా చేసుకుని బలమైన అభ్యర్థులను బరిలో నిలపాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) యోచిస్తోంది. మెజార్టీ స్థానాల్లో పాగావేసి కమలం సత్తా చా టాలని ఉవ్విళ్లూరుతోంది. కమలం పార్టీలో నెలకొ న్న

# ఐక్యతకు ప్రతీకగా 'అలయ్ బలయ్


ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జాతి, మతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలనే సందేశమే అలయ్ బలయ్ ఉత్సవం అని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా.చిన్న మైల్ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలను మతం, కులం పేరుతో విడదీసే కుట్రలు దేశంలో జరుగుతున్నాయని, అలాంటి ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని అన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అలయ్ బలయ్ వంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలయ్ బలయ్ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గత 20 ఏళ్లుగా దసరా మర్నాడు హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బీబీ పాటిల్ సంగారెడ్డి జిల్లాలో ఈ వేడుకను నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మన భారతీయ సంస్కృతి ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర నాయకులు దేశ్‌పాండే, ఇతర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ జెడ్పిటిసిల జంపింగ్ జోరుగా ప్రచారం.

జడ్పిటిసి అభ్యర్థులకు టిక్కెట్ కష్టాలు.
పార్టీ ఒకటే బరిలో ఇద్దరు.
ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు.
సొంత పార్టీలో టికెట్ దక్కుతుందో లేదో అనే అనుమానాలు.
పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ దక్కుతుందా లేదా?.





**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ జెడ్పిటిసిల జంపింగ్ జోరుగా ప్రచారం రోజు రోజుకు కరిగిపోతుంది పార్టీ కోసం కష్టపడ్డ వారికి, సీనియర్ నేతలకు పార్టీలో ఎంత సీనియర్ అయినా కూడా ఎన్నికల్లో గెలవడానికి డబ్బులు ఖర్చు చేయడం అవసరం ఉంటుంది. జడ్పిటిసి ఎస్సి రిజర్వేషన్ రావడంతో బడా లీడర్లు డబ్బులు ఉన్నాయో లేవో గెలుస్తాడో గెలవడో అనే కోణంలో ఆలోచిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీలో టికెట్ ఇవ్వకుంటే పక్క పార్టీలోకి వెళ్లడానికి సిద్ధమవుతున్న జడ్పిటిసి అభ్యర్థులు. నామినేషన్ కు మరో రెండు రోజులు ఉన్న నేటికి జెడ్పిటిసి అభ్యర్థిని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేయకపోవడంతో పార్టీలు మారే అవకాశం ఉందని స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుంది. ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు గత ఐదు సంవత్సరాలు క్రితం సర్పంచ్ ఎన్నికల తర్వాత ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించారు దీనితో గ్రామాలలో సర్పంచ్ కాకపోతే ఎంపీటీసీ పదవి పొందొచ్చు అనే ఉద్దేశంతో ఒక్కో గ్రామం నుంచి ముగ్గురు నుండి నలుగురు పోటీపడేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీటీసీ పదవికి పోటీ చేయడానికి అన్ని పార్టీల అభ్యర్థులు వెనకంజ వేస్తున్నారు. అందరి లక్ష్యం సర్పంచ్ పదవి పైనే మండలంలోని కొన్ని గ్రామాలలో ఒకే రిజర్వేషన్లు సర్పంచ్ ఎంపీటీసీ రావడంతో వచ్చిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ సర్పంచ్ పదవిని టార్గెట్ చేసి సిద్ధంగా ఉన్నారు. ఎంపీటీసీ పదవికి పోటీ మండల రాజకీయ నేతలు గ్రామ స్థాయి నేతలను అడిగిన ఎంపిటిసి అభ్యర్థి పేర్లు ఇవ్వడానికి వినకంగా వేస్తున్నారు. జడ్పిటిసి అభ్యర్థి పార్టీ మారుతారో లేదా స్వంత పార్టీలో పోటీ చేస్తారో చూడాల్సి ఉన్న పరిస్థితి.

# ఉత్సాహవంతులు దరఖాస్తు చేసుకోవాలి

ప్రోహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి




**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 05 :** నూతన వైన్స్ ల కొరకు ఆసక్తి కలిగిన ఉత్సాహవంతులు దరఖాస్తు చేసుకోవాలి మెదక్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ప్రకటన లో తెలిపారు. జిల్లా 4 మద్యము దుకాణాలకు 6 దరఖాస్తులు శనివారం వరకు వచ్చాయని అన్నారు. మెదక్ ఎక్సైజ్ పరిధిలోని పోతంశెట్టిపల్లి గజిట్ నెంబర్ 15 దుకాణంకు మూడు దరఖాస్తులు పాపన్నపేట గజిట్ నెంబర్ 10 దుకాణానికి ఒక దరఖాస్తు రామయంపేట్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట నెంబర్ 42 కు ఒక దరఖాస్తు నార్సింగ్ నెంబర్ 43 కు ఒక దరఖాస్తు చొప్పున అందాయని మెదక్ డిపిఈఓ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వైన్స్ లకు దరఖాస్తు చేసుకునే ఉత్సాహవంతులు పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోగా ఈనెల 18 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

## అమ్మ వారి చీరను దక్కించుకున్న వంశీ



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 05 :** పదకొండు రోజుల పాటు పూజలందుకున్న అమ్మ వారి పట్టుచీరను యాక్షన్ లో పాట పాడి వంశీ దక్కించుకున్నాడు. మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి దగ్గర దుర్గామాత మండపం వద్ద దేవి శరనవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.కాగా శనివారం అమ్మవారి చీరల వేలం పాట నిర్వహించగా అమ్మవారి పట్టు చీర 8100 రూపాయలకు పుల్లబోయిన వంశీ ముదిరాజ్ దక్కించుకున్నారు. తనకు యాక్షన్ లో రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, దుర్గామాత కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు జడ్పిటిసి పదవులు కష్టమేనా?

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు దక్కేనా?
కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థుల అసంతృప్తా?




**కొండాపూర్ ప్రజా జ్యోతి.** కొండాపూర్ జడ్పిటిసి ఎస్సి రిజర్వేషన్ రావడంతో కాంగ్రెస్ పార్టీలో నలుగురు అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగుతున్నారు. కానీ ఆర్థికంగా సీనియర్ నాయకులు ఉన్నారు లేరు అని కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు మొదలయ్యాయి. జడ్పిటిసి టికెట్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి వస్తుందో లేదా ఆర్థికంగా ఉండి పార్టీ కోసం పనిచేసే వారికి టికెట్టు అధిష్ఠానం ఇస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. జడ్పిటిసి కాంగ్రెస్ టికెట్ ఎవరికి ఇస్తారనేది వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పార్టీ కోసం పనిచేసే వారికి కచ్చితంగా ఫలితం ఉంటుందని మాట ఇచ్చిన జగ్గారెడ్డి పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇస్తారో లేదా ఆర్థికంగా బలంగా ఉన్న వారికి ఇస్తారో వేచి ఉండాల్సి ఉన్న పరిస్థితి.

# కొండాపూర్ లో జోరుగా బెల్ట్ షాపులు.

గాంధీ జయంతి రోజు విచ్చలవిడిగా చెలరేగిన మద్యం.
ఐదు సంవత్సరాల నుండి ఎక్సైజ్ అధికారుల మౌనం.
పల్లెలో ఏరులై పారుతున్న మద్యం.
నిర్లక్ష్యంగా ఉన్న ఎక్సైజ్ అధికారులు.
వైన్స్ యజమానులతో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కయ్యారా?
పంచాయతీ కార్యదర్శుల అండదండలతోనే బెల్ట్ షాపులు నడుస్తున్నాయా?
న్నికల వేళ నడిపిస్తున్న బెల్ట్ షాప్
లపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.
లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న గ్రామస్తులు.






**కొండాపూర్ ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం మద్యంపై బెల్ట్ షాపులు గంజాయి డ్రగ్స్ వంటి వాడకాలపై ఉక్కు పాదం మోపుతుంటే మరోవైపు ఎక్సైజ్ అధికారులు మాత్రం కొండాపూర్ మండలంలో ఏ ఒక్క గ్రామాన్ని తనిఖీ చేయకుండా ఐదు సంవత్సరాలు యధావిధిగా బెల్ట్ షాపులు నడిపించారు ఎన్నికల సమయం వచ్చిన కూడా కొండాపూర్ వైన్స్ ముందు నుండి ఆటోలలో టాక్సీలలో గ్రామాలలోకి మద్యం సరఫరా జోరుగా కొనసాగుతుంది. కొండాపూర్ మండలం లో గల 24 గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు. కొండాపూర్ మండలంపల్లెలో ఎన్నికల వేళలో ఏరులై పారుతున్న మద్యం. ఐదు సంవత్సరాలలో ఒక్క బెల్ట్ షాపుపై కొరడా చూపని ఎక్సైజ్ అధికారులు. ఎందుకు ఎక్సైజ్ అధికారులను నిర్లక్ష్యం? కొండాపూర్ మండలానికి ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా? గ్రామాల్లో ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయో ప్రతి పంచాయతీ కార్యదర్శి ఉంటుంది. ఎన్నికల సందడి మొదలైన బెల్ట్ షాప్ నిర్వాహకులకు ఎలాంటి నోటీస్



ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీస్ పంచాయతీ అధికారులు. ఎన్నికల వేళలో బెల్ట్ షాపులు నడపడం ఎంతవరకు సమంజనం. కొండాపూర్ బెల్ట్ షాప్ లపై నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులపై జిల్లాస్థాయి అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు ఉన్న విషయం పంచాయతీ కార్యదర్శులకు తెలిసిందే తెలిసిన కూడా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు తెలియని పరిస్థితి అని ప్రజా జ్యోతి పత్రికకు సమాచారం ఇచ్చారు. కావున ఇకనైనా నిర్లక్ష్యం వీడి అధిక లాభానికి ఆశపడి బెల్ట్ షాపులకు సపోర్ట్ చేస్తూ ఎక్సైజ్ అధికారులను తమ ఆధీనంలో ఉంచుకొని వ్యాపారం కొనసాగిస్తున్న వైన్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అన్నారు.

# ఖాజాపూర్ నీటి సమస్యపై స్పందించిన అధికారులు



**సిర్గాపూర్ అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ప్రాంతంలోని ఖాజాపూర్ గ్రామంలో నిన్న వచ్చిన వార్త పత్రికల కథనాలకు స్పందించిన అధికారులు గత వారం రోజుల నీటి సమస్యపై పోరాడుతున్న గ్రామస్తులకు అధికారులు ఈఈ షేక్ పాషా, డిఈఈ పహాని వర్మ, ఏఈ జైపాల్ ఊరట కలిగించడం జరిగింది. గ్రామంలోని కొన్ని పాత బోర్లలో మోటర్ బిగించి వాటర్ ను అందించడం జరిగింది. ప్రజలు కొంత మేరకు నీటి సౌకర్యం కల్పించడం వలన ప్రజలు కొంతవరకు ఊరట కలగడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు ప్రతినిత్యం కాల కృత్యాలు తీర్చుకోవడానికి నీరు అందించేలా అధికారులకు కోరటం జరిగింది. అధికారుల స్పందించి మిషన్ భగీరథ వాటర్ పైపు లీకేజీ వలన వాటర్ అందటం లేదని రెండు రోజుల్లో నీరు అందించేలా చూస్తామని గ్రామ ప్రజలకు తెలపడం జరిగింది. ప్రజలు అధికారులకు మా సమస్య త్వరగా క్లియర్ చేయాలని అధికారులకు కోరడం జరిగింది. అధికారులు స్పందించి కంప్లీట్ చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.

## గురు పీఠంలో ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 05:** గురు పీఠంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉదయం 6 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా కు హారతి సమర్పించి అనంతరం ఆరు గంటల 30 నిమిషాలకు ఉత్సవ విగ్రహానికి అభిషేకం అష్టోత్తర అర్చనలు,అర్చకులు శక్తి తివారి,ఆశిష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగాయి, ట్రస్ట్ సభ్యులు పేర్లతో దాతల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపారు,అదేవిధంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి కనుల పండుగ ఆచరించి హారతి సమర్పించడం జరిగినది.మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా కు హారతి ఉంటుంది సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు షేజ్ హారతి ఉంటుందని భక్త మహాశయులందరికీ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు, భక్తులు సమయాన్నికూలంగా విచ్చేసి పూజలో పాల్గొని తరించగలరు అని వారు కోరారు,

## పేకాట ఆడిన, స్థలంలో ఆడించిన జైలుకే

: సీఐ వెంకట్ రెడ్డి




**సిర్గాపూర్/కంగ్టి అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి తన కార్యాలయంలో శనివారం పత్రిక ప్రకటనలోమాట్లాడుతూ... దీపావళి పండుగ ఉందని గ్రామాలల్లో పేకాట ఆడిన, ఆడించిన కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడితే ఆ స్థలం యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పారు. పేకాట వల్ల వచ్చేది ఏమీ ఉండదని, అనవసరంగా జీవితాలు నాశనం (పాడు) చేసుకోవద్దని, తాగుడుకు బానిసై చివరికి అప్పులు చేసి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని చెప్పారు. సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండల పరిధిలల్లో ఎవరైనా పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని సీఐ వెంకట్ రెడ్డి ప్రజలను సూచించారు.